నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం, 7 జూలై 2024




# ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడి

– రూ.5.12 లక్షల ఎరువుల అమ్మకాలు నిలిపివేత



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు మండలంలోని ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ, ఏలూరు జిల్లా విజిలెన్స్ శాఖ అధికారులు సంయుక్తంగా శనివారం సాయంత్రం ఆకస్మిక దాడులు చేసారు. ఈ సందర్భంగా లెక్కలు సక్రమంగా లేని రూ.5.12 లక్షల విలువ గల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారు. వ్యవసాయ శాఖ అంతర్ జిల్లాల స్థాయిలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా వ్యవసాయ శాఖ భీముని పట్టణం సహాయ సంచాలకులు బి విజయప్రసాద్, విజిలెన్స్ శాఖ ఏలూరు సి.ఐ. విల్సన్ భీమడోలు లోని మన గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి గోదాముల్లో నిల్వ ఉన్న ఎరువుల లెక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయని, సక్రమంగా లెక్కలు లేని 5.21 లక్షల రూపాయల విలువ గల 187.80 మెట్రిక్ టన్నుల ఎరువులను గుర్తించారు. వీటి అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా భీమడోలు వ్యవసాయ సహాయ సంచాలకులు పి ఉషా రాజకుమారి, వ్యవసాయ అధికారి ఎస్.పి.వి.ఉషారాణి తనిఖీ అధికారులకు సహకరించారు.

## 8 నుంచి ఉచిత ఇసుక విధానం

# అమలు కావాలి

– జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానం అమలుకావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ఉచిత ఇసుక సరఫరా విధానంపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె.వెట్రి,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జూలై 8 నుంచి ఉచిత ఇసుక సరఫరా విధానం ప్రారంభం కావాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ చైర్మన్ గా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఏర్పాటు చేసి,ధరలను నిర్ణయించాలన్నారు. ఆన్ లైన్ ద్వారానే వినియోగదారుడు చెల్లింపులు చేయాలని,ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ శనివారం సాయంత్రానికి జిల్లాస్థాయి ఇసుక కమిట ఏర్పాటుకావాలని, ఇసుక ధరలను నిర్ణయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇసుక సరఫరాలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అధికారులు, సిబ్బందులను విధులకు కేటాయించాలని,కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పి సూర్య చంద్రరావు , ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతి కుమారి, డిపిఓ శ్రీనివాస్ విశ్వనాథ్, మైనింగ్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పాలసీ అమలుకు ముందస్తు చర్యలు

# త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వి.సి హాల్ నుండి జిల్లా కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో నూతన ఇసుక పాలసీ అమలుకు చేపట్టాల్సిన చర్యలపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించేందుకు నూతన ఇసుక పాలసీని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. నూతన పాలసీ విది విధానాలను సంబంధిత అధికారులుపూర్తిగా అవగాహన చేసుకొని అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. జిల్లాలో 6 ఓపెన్ రీచలు ఆచంట మండలంలో కరుగోరుమిల్లి, కోడేరు, పెనుగొండ మండలంలో సిద్ధాంతం–ఒన్ అండ్ టు, నడిపూడి–వన్ అండ్ టు ఉన్నాయన్నారు. 5 డీసీల్టేషన్ పాయింట్లు అబ్బిరాజుపాలెం, మాధవా యపాలెం, ఎలమంచిలి లంక, దొడ్డిపట్ల, చించినాడలలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఏ ఒక్క పాయింట్ లోను ఆపరేషన్ జరగడం లేదని తెలిపారు. 6 ఇసుక స్టాక్ యార్డ్స్ భీమవరం, ఉండి, తాడేపల్లి గూడెం,తణుకు, సిద్ధాంతం, కొడమంచిలిలో ఉన్నాయని తెలిపారు. ఇసుక త్రవ్వకాలకు అవసరమైన



అనుమతులను పొందాల్సి ఉందని, ఇందుకు సంబంధించి గోదావరి హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ద్వారా అనుమతులకు ప్రతిపాదనలను సమర్పించాల్సి ఉందన్నారు. జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల,జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య,సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్,జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి ప్రసాద్, ంవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ ప్రారంభించిన కేంద్ర మంత్రి వర్మ , మంత్రి నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** శనివారం పాలకొల్లు శనివారం సంత మార్కెటు వద్దఉమా నాగ పద్మావతి హెచ్.పి గ్యాస్ ఏజెన్సీనికేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రజలకు మంచిహెచ్‌పి గ్యాసు సేవలు అందించాలని,నిర్వాహకులు గుడాల ఈశ్వర్‌చంద్ర.వారి కుటుంబ సభ్యులను కేంద్ర మంత్రిశ్రీనివాసవర్మ,మంత్రినిమ్మల రామా నాయుడులు అభినందించారు.


## ఉపాధి హామీ సామాజిక వేదిక వద్ద రచ్చ

– కొర్రగుంటపాలెం గ్రామస్తుల ఆందోళన



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకం పనుల్లో క్షేత్రస్థాయిలో పనికి వెళ్లినవారికి తక్కువ సొమ్ము అసలు పనికి వెళ్ళని వారికి అధిక మొత్తంలో ఖాతాలో సొమ్ము జమ అవుతుందన్న ఆరోపణలతో ఉపాధి కూలీలు ధ్వజమెత్తారు. మండల పరిషత్ ప్రాంగణంలో ఉపాధి హామీ పథకం సామాజిక వేదిక సభ జరిగింది. ఇటీవల పనులు జరిగిన గ్రామాల్లో రిసోర్స్ పర్సన్లు నివేదికలు సిద్ధం చేయగా వాటిని బహిరంగ వేదిక వద్ద పనిదినాలు,డబ్బువినియోగం తదితర అంశాలపై సమీక్షించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ,శాప్ డైరెక్టర్ ఎం.జగదీష్ కుమార్,డ్వామా పిడి,డి.వి.ఓ విజయలక్ష్మి,ఎస్ ఆర్‌పిబి సూర్యచక్రం ,ఎంపీడీవోమురళిగంగాధరరావు,ఏపీఓ నాగరాజు, పలు గ్రామాల ఉపాధి కూలీల గ్రూపులు తమ గ్రామాల్లో జరిగిన అవకతవకలపై వినతి పత్రాలకు విచారణ చేయవలసిందిగా అధికారులను విన్నవించారు.

## కొత్తపేట శ్రీవారి సన్నిధిలో ఘనంగా ఏడువారాల పూజ



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు స్థానిక కొత్తపేటలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి జానకి రామాంజనేయ గౌరీ శంకర సాయి మందిరం నందు ఏడు శనివారముల వ్రతం ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ వారి సహకారంతో మహిళ భక్త బృందం వారి ఆధ్వర్యంలో వ్రతం ప్రారంభించారు.ఈ సందర్భంగా వెన్నెల కోటలత శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడు వారాలు కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి మందిరం చుట్టూ ఏడు ప్రదక్షణలు చేసి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నట్లయితే వారికి శుభం కలుగుతుందని సూచించారు.ఆలయ ముఖ మండపంలో అర్చకులు ప్రకాశా ఆచార్యులు, పండితులు విచ్చేసిన భక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని భాగంగా డివిజనలలో గడపగడపకు వెళ్లి భక్తులకు,ప్రజలందరికీ తెలియపరచి వారందరూ దేవాలయానికి వచ్చి పూజలు జరిపించుకోవడంలో విశేష సేవలు అందించిన గొంతిన రామకృష్ణను వేద పండితులు శ్రీవారి శేష వస్త్రాన్ని కప్పి వేద ఆశీర్వచనాన్ని పలకగా ఆలయ కమిటీ సభ్యులు పలువురు ఆయనకి అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే నాయకర్‌కి రాయల్ క్లబ్ సన్మానం

**నరసాపురం,మేజర్ న్యూస్ :** బొమ్మిడి నాయకర్అత్యధిక మెజారిటితో ఘనవిజయం సాధించి నర్సాపురం శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా నర్సాపురంలోని శ్రీ గన్నాబత్తుల పెదతాత, తులసమ్మ తెలగా కళ్యాణ మండపంలో రాయల్ క్లబ్ నర్సాపురం శాఖ వారి ఆద్వర్యంలో సన్మానం చేసారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ నర్సాపురం శాఖ అద్యక్షులుశ్రీ వై.యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ డా.చినమిల్లి సత్యనారాయణ రావు, క్లబ్ సెక్రటరీ యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, క్లబ్ కోశాధికారి కోటిపల్లి వీర వెంకటేశ్వరరావు, మాజీ మంత్రివర్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు, క్లబ్ మెంబర్స్ పాల్గొని ఎం.ఎల్.ఎ. బొమ్మిడి నాయకర్‌ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాడా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ,' నాయకర్ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగారని, రాజకీ యాల పట్ల తను కనపరిచిన నిబద్ధత, క్రమశిక్షణ,పట్టుదల, అంకితభావం,నాయకత్వ లక్షణాలు,సేవా భావం వలన జనసేన పార్టీ పేరు ప్రఖ్యాతులను పెంపొందించారని' అన్నారు. బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, 'తన గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ముఖ్యంగా తన గెలుపునకు డా.చినమిల్లి




సత్యనారాయణ రావు చేసిన సహకారాన్ని మరవలేను' అనిఅన్నారు. పొత్తురు రామరాజు,జి. వి.కే.రామారావు, కలిగినీడి చిదంబరం, కోటిపల్లి సురేష్, జక్కంశెట్టి బాబ్జీ, అందే రంగారావు, మేకా సురేష్, పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ మెంబర్స్, నరసాపురం డాక్టర్లు, న్యాయవాదులు, వై.యన్.కళాశాల పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# ధరల నియంత్రణకు చర్యలు

– వర్తకులతో సమావేశం నిర్వహించిన జేసి లావణ్య వేణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** వివిధ నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ వారీ ఆదేశముల మేరకు ధరల నియంత్రణలో భాగంగా శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి అధ్యక్షతన జిల్లా పౌరసరఫరా అధికారి ఏలూరు,జిల్లాలో గల రైస్ మిల్లర్, హోల్ సేల్ బియ్యం, పప్పు దినుసుల, పంచదార వర్తకుల యాజమాన్యం ప్రెసిడెంట్,సెక్రటరీ యాజమాన్యములతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బహిరంగ మార్కెట్ కంటే బియ్యం, కందిపప్పు పంచదార అన్ని చౌక ధరలతో ప్రజలకు అందుబాటులో ఉంచవలసినదిగా జాయింట్ కలెక్టర్ కోరారు. గతంలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు రైతు బజార్లలో ప్రజలకు అందుబాటులో సూపర్ ఫైన్ వెరైటీ బియ్యం, కందిపప్పు కౌంటర్లను ప్రారంభించి ధరను కంట్రోల్ చేసినట్లు వర్తకులకు ఆమె గుర్తు చేశారు. సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్ఎస్ సత్యనారాయణ రాజు, వై.ప్రతాపరెడ్డి, ఏ ఎస్ ఓ,వర్తక సంఘ ప్రతినిధులు అయినా నేరెళ్ల రాజేంద్ర, మద్దుల కుమార్, కె.విసుబ్బారావు, సురేష్,తదితరులు హాజరయ్యారు.

# నరసాపురం పట్టణం మీదుగా వశిష్ట బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

– కేంద్ర మంత్రి వర్మకు మాజీ ఎమ్మెల్యే బందారు వినతి

**న్యూ ఢిల్లీ/నరసాపురం, మేజర్ న్యూస్ :** నరసాపురం – సఖినేటిపల్లి మీదుగా గోదావరిపై నిర్మించనున్న బ్రిడ్జి నరసాపురం పట్టణం మీదుగా నిర్మాణం చేపట్టి నరసాపురం అభివృద్ధికి కృషి చెయ్యాలని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ని ఢిల్లీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు కలిసి వినతిపత్రం అందజేసారు. నరసాపురం – సఖినేటిపల్లి ఉభయగోదావరి జిల్లాలను కలుపుతూ నిర్మించనున్న వశిష్ట గోదావరి నదిపై నిర్మించనున్న బ్రిడ్జి నరసాపురం పట్టణం మీదుగా నిర్మాణం చేపట్టాలని కోరుతూ 2014 టిడిపి హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టి, రాష్ట్రంలో వున్నా 9 మంది ఎంపీలు కలిసి అప్పటి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి వివరించగా తక్షణమే స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి ఇన్ ప్రిన్సిపాల్,డిపిఆర్ అప్రూవల్ ఇవ్వటమైనదని మంత్రికి మాధవ నాయుడు వివరించారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ ప్రక్రియ మొదలు పెట్టే సమయంలో ఎన్నికలు రావటంతో పక్రియ నిలిచిందని తెలిపారు. రాజుల్లంకలో బ్రిడ్జి నిర్మాణం వల్ల ఇరు ప్రాంతాల ప్రయాణికులకు సుమారు 15 కిమీ పైగా ఎక్కువ ప్రయాసతో కూడుకున్న ప్రయాణమని అన్నారు. పట్టణం మీదుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన పంటు సమస్య శాశ్వత పరిష్కారం దొరుకుతుందని



మాధవ నాయుడు కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మ కు వివరించారు. దీనిపై స్పందించిన కేంద్ర సహాయ మంత్రి, నితిన్ గడ్కరీ దృష్టిలో పెట్టి, సంబంధిత అధికారులతో సంప్రదించి ప్రజలకు ఉపయోగకరంగా బ్రిడ్జి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారని మాధవ నాయుడు తెలిపారు.



## కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న మహిళ మృతి

**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** కత్తిపోట్లకు గురైన మహిళ విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం చిగురుకోట గ్రామంలో మురుగునీరు నడకదారులో వదులుతున్నారన్న వివాదములో ఇరువురు భార్యాభర్తలపై మరో ఇద్దరకు కత్తితోదాడి జరిగి కత్తిపోట్లతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ పరసా దేవి (36) మృతి చెందినట్లు ఎస్సై డి వెంకట్ కుమార్ తెలిపారు. పరసా బాలాజీ దేవీలకు ఇద్దరు సంతానం. అత్యాయత్నం,హత్య కేసుగా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ భేటీ



**చింతలపూడి/ఏలూరు,మేజర్ న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధికి సహ కరిం చాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని చింతలపూడి శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ కోరారు. శనివారం కలెక్టర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారులు నిర్మాణం చింతలపూడి మున్సిపాలిటీలో ఉన్న సెంట్రల్ లైటింగ్ తక్షణ మరమ్మతులకు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా చింతలపూడి ఎత్తి పోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన కోరారు అదేవిధంగా గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు డిమాండ్ ఎక్కువ ఉన్నందున సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఎమ్మెల్యే వెంటా మాజీ శాసనసభ్యులు గంట మురళి రామకృష్ణ మండల పార్టీ నాయకులు గరిమెళ్ళ చలపతి రావు, మండల లక్ష్మణరావు, ఎస్ ఎల్ ఎన్ రాజు తదితరులు ఉన్నారు.

## అన్న క్యాంటీన్ ఏర్పాటు అభినందనీయం : ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేయడం అభినందనీయం అన్నదాతల్ని అభినందించిన కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు పట్టణంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాజీ మంత్రి, ప్రస్తుత శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ దాతలు ద్వారా దిగ్విజయంగా కొనసాగుతుందని అన్నారు. అన్న క్యాంటీన్ దాతగా కైకలూరు పట్నానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు రాధాకృష్ణ స్వచ్ఛందంగా అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమిళ్ విట్టల్ రావు, జనసేన పార్టీ నాయకులుకొల్లి వరప్రసాద్ తెలుగు దేశ తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , నర్సిపల్లి అప్పారావు మాజీ జెడ్పిటిసి బొమ్మనుబోయిన విజయలక్ష్మి,, వీర మహిళ తోట లక్ష్మి , మంగినేని రామకృష్ణ, వీర బత్తిన సుధా తదితరలు పాల్గున్నారు.

## టిడిపి సీనియర్ నేత ముత్తారెడ్డి ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు



**చింతలపూడి,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గల ఐఎస్ జగన్నాధపురంలో వెలసిన కనక మహాలక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం చింతలపూడి నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత జగ్గవరపు ముత్తారెడ్డి అభిమానులు ఆయన ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముత్తారెడ్డి కి హైదరాబాద్‌లో ఇటీవల బైపాస్ సర్జరీ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకొని అభిమానులు ఆయన త్వరగా కోలుకొని మరింత ఉత్సాహంతో మళ్లీ పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మందం ఆదిత్య కుమార్ ప్రత్యేక పూజలు చేయించారు.

# గంజాయి వాడకం నుండి యువతను కాపాడాలి

**– అమరావతి బ్రాండ్ అంబాసిడర్ వైష్ణవి**



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** యువతను గంజాయి మాదకద్రవ్యాల వినియోగం నుండి కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందని అమరావతి రాజధాని బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని వ్యతిరేకిస్తూ యువతలో జాగృతి పరిచేందుకు వడాలి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయి మాదకద్రవ్యాల వినియోగంతో ఎంతో యువశక్తి నిర్వీరమై పోతుందన్నారు. విద్యావేత్తలు,వ్యాపారవేత్తలు,సామాజిక సంఘ సంస్కర్తలు,అధికారులు,తల్లిదండ్రులు దీనిపై నేటి యువతరాన్ని రక్షించుకోవాలన్నారు. ర్యాలీలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభుదాస్,విద్యార్థులు ,పాఠశాలసిబ్బంది, డాక్టర్ అంబుల మనోజ్ పాల్గొన్నారు.

# ఎంపి పుట్టా మహేష్‌తో యాదవ సంఘం నేతల భేటీ



**హైదరాబాద్/ఏలూరు,మేజర్ న్యూస్:** పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ యాదవ్‌ని హైదరాబాదులో వారి నివాసంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ సంఘం నాయకులు నెరుసు వెంకటసుబ్బయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘం నాయకులు చక్రధర్ యాదవ్, దేవస్థాన సభ్యులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం : ఎమ్మెల్యే చింతమనేని





**పెదవేగి మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో నియోజకవర్గ అభివృద్ధి భ్రష్టు పట్టి పోయిందని ,దొరికిన కాడికి పందికొక్కుల దోచేసారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ తాతా రమ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామాల వారిగా ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపై పూర్తి స్థాయి నివేదికలు సోమవారం నాటికి తనకు అందజేయాలనిదెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశించారు. ఈ సందర్భంగా చింతమనేని మాటాడుతూ పెదవేగి మండలంలో ఇళ్ల స్థలాల పంపిణీకి ఎన్ని ఎకరాల భూమి కొనుగోలు చేశారు,ఎకరా నికి ఎంత రేటుకు కొన్నారు,ఎంత మంది లబ్ది దారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని ఆరాతీశారు. పంపిణీ చేసిన స్థలాలలో ఎంతమంది లబ్ది దారులకు గృహాలు మంజూరు చేశారు. ఎంతమంది గృహాలు నిర్మించుకున్నారో వివరాలు తెలపాలని గృహనిర్మాసన శాఖఅధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో ఎన్ని వందల ఎకరాలకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఎంత నిధులు ఖర్చు చేశారు అంటూ ఏపిఓ హేమలతని ఎంఎల్ఏ ఆరా తీశారు. మండలంలో పనిచేసే చాలా మంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా పని చేశారని ఆ సమయంలో జరిగిన అక్రమాలకు వాళ్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎంఎల్ఏ చింతమనేని కొంతమంది అధికారులను హెచ్చరించారు. మండలంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై సర్వే జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పింఛన్ల పంపిణీల కార్యక్రమాల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని దీనిపై కూడా ప్రత్యేక సర్వే నిర్వహించి అనర్హులను తొలగించి దీనికి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తప్పవని అన్నారు.

– జగజ్జీవన్ రామ్‌కు నివాళులు ...అనంతరం ఎంపీడీవో కార్యాల ఆవరణలో బాబూ జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారిచిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో పెదవేగి జెడ్‌పిటిసిపి. విజయ్‌బాబు,పెదవేగిసర్పంచ్ తాత. శ్రీరామమూర్తి, మండల టిడిపి ప్రెసిడెంట్ బొప్పన సుధాకర్,టిడిపి నాయకులు తాతా సత్యనారాయణ,ఎంపిడిఓ, వెంకటరమణ,గ్రామ సర్పంచ్‌లు ,ఎంపిటిసి సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## పిజి సెట్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన శ్రీ సూర్య డిగ్రీ కళాశాల



**నరసాపురం,మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన ఏపీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సెట్ ఫలితాలలో స్థానిక శ్రీ సూర్య డిగ్రీ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో విజయ ఢంకా మోగించారు. కెమికల్ సైన్సెస్ విభాగంలో పట్టపు చిన్ని రాజేష్ 25వ ర్యాంకు,అడ్డాల పావని భార్గవి 63వ ర్యాంకు,లక్కు రమాదేవి 175వ ర్యాంకు,లైఫ్ సైన్సెస్‌లో సుంకర వాణి 107వ ర్యాంకులను సాధించారు.

నరసాపురం పట్టణంలో డిగ్రీ పట్టాతో పాటు యన్‌యంసి ప్లేస్మెంట్ కల్పిస్తున్న ఏకైక కళాశాలగా సూర్య డిగ్రీ కళాశాల నిలవడం విశేషం. ఈసందర్భంగాశనివారం జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాలబ్రహ్మాజీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ బోయ రామచంద్ర రెడ్డి డాక్టర్ ఫాజల్ డాక్టర్ జానకిరామ్ డాక్టర్ ఏఆర్‌యస్ కుమార్ కదలి త్రిమూర్తులు, టి కృష్ణ గుప్తా, పి పుల్లారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయకర్‌ను సత్కరించిన ఏఈఎల్ సి ప్రతినిధులు



**నరసాపురం,మేజర్ న్యూస్:** పట్టణంలోని ఏ క్లాస్ పారిస్ లూథరన్ సంగం ప్రతినిధులు శనివారం ఎమ్మెల్యే నాయకర్ ను సత్కరించారు. మోడరేటర్ బిషప్, మోస్ట్ రెవ. డా. కె. ఎఫ్. పరదేశి బాబు , ఏఈఎల్ సి కోశాధికారి ఆర్నాల్డ్ మోసెస్, పశ్చిమ గోదావరి జిల్లాబిషప్ రిటైర్డ్ రెవరెండ్ ఆనంద్ కుమార్, ఏ ఈ యల్ సి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కే రవితేజ తదితరులు ఎమ్మెల్యేను సత్కరించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ కాపరి చొప్పల ప్రకాష్ అంబెడ్కర్. చర్చ్ డేలిగేట్స్ సోదదాసి విజయనంద్, మాట్టా సుధీర్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా . కె. ఎఫ్. పరదేశి బాబు ఆంధ్ర ఇవేంజిలికల్ లూథరన్ సంఘం ఆంధ్ర.. తెలంగాణ.. అండమాన్ లలో చేస్తున్న పరిచర్యలు,సేవలు వివరించారు. అనంతరం నాయకర్ గురించి ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ప్రజలను న్యాయం. ధర్మంతో పరిపాలించి మంచి నాయకుడిగా గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు.

## మొక్కలు తీర్చుకున్న ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఆలయాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా గురవాయిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, రాజేష్ దంపతులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్వారకాతిరుమల చిన్న వెంకన్న సన్నిధిలో బొలిశెట్టి శ్రీనివాస్‌కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రశాంతంగా ఉండే పశ్చిమగోదావరి జిల్లాలో ప్రతిష్టాత్మకమైన ద్వారకాతిరుమల వెంకటేశ్వర స్వామిని, మద్ది ఆంజనేయ స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగాఉండాలనిఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పెనుగొండ,మేజర్ న్యూస్:** స్థానిక ఎండిఓ ఆఫీస్ వద్ద గల పశువుల వైద్యశాల వద్ద ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుక్కలు, పశువులు, ఇతర జంతువులు,కోళ్ళ,పక్షుల నుంచి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల విషయంలో పశుపోషకులు, జంతుప్రేమికులు జాగ్రత్తగా ఉండాలని పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి అన్నారు. అనంతరం పశువుల వైద్యాధికారి ఎం.రాణి మాట్లాడుతూ పశువులు, వాటి పాకల అపరిశుభ్రత, తదితర కారణాలతో వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాల్సిన, వ్యాధులపై ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పశువైద్యశాలల్లో రేబీస్ నివారణ టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

## నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి అమ్మవారి గూడెం గ్రామలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బి వి.సుధాకర్ (హెచ్.ఆర్ మెగా గ్యాస్) ఆర్థిక సహకారంతో సుమారు 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు(1నుండి 5వ తరగతి) పలకలు, బలపాలు,నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు మొదలగునవి సుమారు 10వేల రూపాయలు విలువ చేసే స్టేషనరీని మండల తహసిల్దార్ మృత్యుంజయ రావు, మండల ఈఓ అండ్ పిఆర్‌డి శేఖర్, మండల విద్యాశాఖ అధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్, అమ్మవారి గూడెం గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు,గ్రామ టీడీపీ అధ్యక్షులు సోమేశ్వర రావులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజనాదేవి,ఉపాధ్యాయులు వంశీ వశిష్ట, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులకు అనువైన వాతావరణం

**– జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆదేశం**



**భీమవరం,మేజర్ న్యూస్:** శనివారం భీమవరం గునుపూడి ఏరియాలో బి.సి ఫ్రీ మెట్రిక్, ఎస్సీ ప్రీమెట్రిక్, ఎస్సీ గర్ల్స్ కాలేజీ హాస్టల్ క్యాంపస్ ను, శివరావు పేటలో ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ను శనివారం జిల్లా కలెక్టర్ సి.నాగరాణి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వసతి గృహాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలు, భోజన వసతి పై ఆరా తీశారు. విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగి జిల్లా కలెక్టరు సమాధానాలను రాబట్టారు. విద్యార్థులకు భోజన సదుపాయాల్లో ఎటువంటి లోపం లేకుండా నాణ్యత పాటించాలని వసతి గృహాల అధికారులను ఆదేశించారు. వారంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వసతి గృహాల తనిఖీ సందర్భంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జివిఆర్ కెఎస్ఎస్ గణపతి రావు, జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సిహెచ్ భానుమనీ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి పుష్పరాణి, భీమవరం డివిజన్ అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి కె. వెంకటేశ్వరరావు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని, బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధించాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం యాగర్లపల్లి ఫ్లై ఓవర్ దిగువన నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ అణగారినవర్గాల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసిన రాజకీయ–సామాజిక యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, పైబోయిన వెంకట్రామయ్య,బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త ఈటకొట తాతాజీ, బిజెపి రాష్ట్ర నాయకులు సోమేశ్వరరావు, జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి గుండుమోగుల సురేష్, జనసేన నాయకులు చిన్న వెంకట్రామయ్య, దళిత నాయకులు చాపల రమేష్, ఆడబాల మురళి,మలపాక చిట్టి,ఆడగర్ల సూరి,దాగరపు నాగు,24వ వార్డు ఇంచార్జ్ రావడ దుర్గారావు, ప్రెసిడెంట్ పొలిశెట్టి సుబ్బారావు, ప్రెసిడెంట్ నాయుడు పండు, సందీప్, యజ్జల రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగంపల్లి స్వాతి,మొండెం లీలా, 25వ వార్డు తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ పూడి బాలాజీ,పూడి సురేంద్ర,వర్రి విజయ్, జనసేన ఇంచార్జ్ వల్లి, సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# నా గెలుపుకు కృషిచేసిన అందరికీ అండ : ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** తన గెలుపుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. శనివారం ములగలంపల్లి గ్రామంలో ఎన్డీఏ కూటమి సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ జనసేన గెలుపు మండలంలోని ములగలంపల్లి గ్రామ సర్పంచ్‌గా మొదలైందని తర్వాత తనని శాసనసభ్యులుగా గెలిపించి చరిత్ర సృష్టించిన ప్రతి కార్యకర్త నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. తాను అందరికీ రుణపడి ఉంటానని అన్నారు.

భవిష్యత్తులో ప్రతి కార్యకర్తకు తన సహాయ సహకారాలతో పాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ములగలంపల్లి గ్రామపంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ సర్పంచ్ సరియం రాజు, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, జనసేన పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి సభ్యులు నాయకులు కార్యకర్తలు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలను పట్టించుకోండి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య**




**వేలేరుపాడు,మేజర్ న్యూస్:** పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం తమ భూములు, ఇల్లు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులను ప్రభుత్వాలు పట్టించుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విజ్ఞప్తి చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా న్యాయం జరగక నిర్వాసితులు ఎంతో నష్టపోయారని వాపోయారు. నిర్వాసితులను తరలించేనాటికి అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి ప్యాకేజీ అందించాలన్నారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ అనర్హులుగా పేర్కొన్న స్థానికులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించి న్యాయం చేయాలన్నారు. కట్ ఆఫ్ తేదీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ వర్తింప చేయాలన్నారు. నిర్వాసితుల మిగులు భూములకు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. అనేక సంవత్సరాలుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ కారం ధారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు,మండల కార్యదర్శి బాడిస రాము, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్,జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి రమణ రాజు, కురిమళ్ళ వెంకటేశ్వర్లు, మడివి కామయ్య, బంధం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలు ఏవైనా సరే తను దృష్టికి తీసుకొస్తే వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. ఏలూరు నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు కలెక్టరేట్ర సెల్వినీ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ తో మాట్లాడారు. జర్నలిస్టుల పిల్లలు 2024 25 విద్య సంవత్సరానికి గాను జర్నలిస్టుల పిల్లల పాఠశాల ఫీజుల్లో 50శాతం రాయితీ కల్పించాలని కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయంలో వివరాలు అడిగి తెలుసుకుని వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్ట్ సమస్యలు ఏమైనా సరే ఇతను దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కూడా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులతో పాటు అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ వర్ధంతి



**ముదినేపల్లి,మేజర్ న్యూస్ :** ఉపప్రధాని బాబు జగజీవన్ రామ్ 38వ వర్ధంతిని ముదినేపల్లి అంబేద్కర్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఆర్పిఎస్ నియోజకవర్గం కన్వీనర్ పరిచేపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుంట మోహన్,కటికల దానియేలు,గోన జకరయ్య,కే నాగమణి, సిహెచ్ పద్మ,టి నాగమ్మ,టి రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడలో సిఎన్‌జి గ్యాస్ బంక్ ఏర్పాటు చెయ్యండి



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** నూజివీడ పట్టణంలో సిఎన్‌జి గ్యాస్ బంక్ లేకపోవటం వలన ఆటో కార్మికులుపడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని, సి ఎన్ జి గ్యాస్ బంక్ ఏర్పాటు చెయ్యండని, నూజివీడు ఆటో యూనియన్ నాయకులు శనివారం అగిరిపల్లి మండల పరిధి చొప్పరమెట్ల గ్రామ సమీపంలో గల మెఘా సిఎన్‌జి గ్యాస్ ప్రధాన కార్యాలయ బ్రాంచ్ మేనేజర్ రవికిరణ్ కు విన్నతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ సంస్థయాజమాన్యంతో(ఐవోసి) సంప్రదించి, నూజివీడు పట్టణంలో సిఎన్‌జి బంకు ఏర్పాటు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. చొప్పల ప్రకాష్ అంబెడ్కర్. చర్చ్ డేలిగేట్స్ సోదదాసి విజయనంద్, మాట్టా సుధీర్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.ఎఫ్. పరదేశి బాబు ఆంధ్ర ఇవేంజిలికల్ లూథరన్ సంఘం ఆంధ్ర.. తెలంగాణ.. అండమాన్ లలో చేస్తున్న పరిచర్యలు, సేవలు వివరించారు. అనంతరం నాయకర్ గురించి ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. ప్రజలను న్యాయం. ధర్మంతో పరిపాలించి మంచి నాయకుడిగా గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు.

## నేటి నుండి జగన్నాథ రథోత్సవాలు



**ద్వారకా తిరుమల మేజర్, న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి ఆలయంలో జగన్నాథుని రథోత్సవాలకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల ఏడవతేదినుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. రథోత్సవంలో భాగంగా స్వామివారు దశావతారాల్లో రోజుకు అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. ఉత్సవాలు మొదటి రోజున ద్వారకాతిరుమల జగన్నాథుని రథోత్సవము జరుపుతారు. చివరి రోజున తిమ్మాపురంలో స్వామివారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అందుకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసి ఉన్నట్లు ఆలయఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఆలయ పరిసరాలుఆధ్యాత్మికశోభను సంతరించుకున్నా యి. ఉత్సవాలు తిలకించేందుకు వచ్చే భక్తులు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

# రక్త దానం చేసిన దిలీప్ కుమార్‌కు అభినందనలు



**భీమడోలు,మేజర్ న్యూస్ :** తన పుట్టినరోజు పురస్కరించుకొని చికిత్స పొందుతున్న రోగికి అవసరమైన రక్తాన్ని అందజేసిన గుండుగొలను గ్రామానికి చెందిన యువకుడిని పలువురు అభినందించారు. కర్రి దిలీప్ కుమార్ పుట్టినరోజు జూలై 6 నేపథ్యంలో ఏలూరు ఆశ్రం వైద్యశాలలో చికిత్స పొందుతున్న పూళ్ళ గ్రామానికి చెందిన మహిళా రోగికి శస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని గుండుగొలను చెందిన సామాజిక కార్యకర్త సుమన్ బాబు ద్వారా తెలుసుకున్న దిలీప్ కుమార్ తన పుట్టినరోజు నేపథ్యంలో రోగికి రక్తాన్ని అందజేసేందుకు ఏలూరు ఆశ్రం వైద్యశాలకు వెళ్లారు.రక్తాన్ని అందజేసారు. ఆ యువకుడు నే పలువురు అభినందించారు.

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** ఇంటి పరిసరాలలో మురుగనీరు నిల్వ లేకుండా పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని కాబట్టి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు భాధ్యతగా తీసుకువాలని జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ సూచించారు. శనివారం జీలుగుమిల్లిలోని పల్లపు ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న బ్లీచింగ్ పనులను ఎంపీడీవో మంగతాయారు పిఓపిఆర్డి నిఖిల్ పంచాయతీ కార్యదర్శి అశోక్ సచివాలయ కార్యదర్శి లక్ష్మి ప్రసన్న తో కలసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జగదాంబ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఇంటి పరిసరాలలో నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కస్తూరి పాల్గొన్నారు.

# వ్యాక్సిన్ వేయించండి - రాబిస్‌కు దూరం కండి

## – పిలుపునిచ్చిన ఎమ్మెల్యే బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి సోకకుండా విధిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు. జీలుగుమిల్లి మండల కేంద్రంలో శనివారం ప్రపంచ సంక్రమిత వ్యాధుల నియంత్రణ దినోత్సవం సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాధి నివారించే వ్యాక్సిన్ వేసే ప్రత్యేక కార్యక్రమంలో ఏ.డీ.ఈ. సాయి బుచ్చారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి ముఖ్యఅతిథులుగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు. మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్నప్పటికీ ఆసుపత్రి భవనం శిథిలమైపోయిన పట్టించుకోకుండ గత ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో రానున్న రెండు నెలల్లో నూతన పశు




వైద్యశాలను నిర్మించి పశు సంవర్ధక శాఖను బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి కృష్ణ, వెటర్నరీ డాక్టర్ లక్ష్మి ప్రసన్న, వి.ఎల్ ఓ ఏవి సత్యనారాయణ, వి ఎల్ ఓ అమ్ములు,ఎల్ఐసి రాజు,ఎల్ .ఎస్. ఏ. అచ్యుతరావు,వి. ఏ భవాని, ఫరీద్, జనసేన నాయకులు చిర్రి రాంపండు, కూరంవెంకటేశ్వరరావు, డేవిడ్ రాజు సిబ్బంది జంతు ప్రేమికులు పాల్గొన్నారు.

# బంగారు షాపులో చోరీకి మహిళ యత్నం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ శివాజీ జ్యువెలర్స్ షాప్ నందు ఒక యువతి బంగారం కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు వచ్చి వస్తువులను చూస్తూ షాపు నుండి ఒక్కసారిగా బయటకు పరుగులు తీసింది, దీంతో షాపులో పనిచేసే మహిళ పరిగెత్తుకుంటూ వెళ్లి ఆమెను పట్టుకుని షాపులోకి తీసుకొచ్చింది. జనం గుమిగూడి ఆ మహిళకు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు ఫోన్ చేసి అప్పగించారు. చోరీ చేసిన యువతి తనది విజయవాడగా చెప్పింది, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా గతంలో ఇదే షాపులో అక్టోబర్ నెలలో చోరీ చేసి ఇరువురు మహిళలు కొంత బంగారాన్ని ఎత్తుకెళ్లారు,మిగిలిన వివరాలు తెలియాల్సి ఉంది.

# దళితులకు ఓటు హక్కుకై పోరాడిన మహనీయుడు జగజ్జీవన్ రామ్



**పెంటపాడు,మేజర్ న్యూస్:** 1935వ సం.లో రాంచీలోని హమ్మండ్ కమిషన్ ముందు హాజరయ్యి మొదటిసారిగా దళితులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేసిన మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళింగ లక్ష్మణరావు అన్నారు. పెంటపాడు మండలంలోని బిళ్లగుంట గ్రామంలో డా.బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో శనివారం ఆయన విగ్రహానికి కళింగలక్ష్మణరావు, ఉండ్రాజవరపు రాజు లు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కొరకు పోరాడిన పోరాట యోధుడు అని, అంటరాని వారి సమానత్వం కోసం ఆల్ ఇండియా డిప్రెసెడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించి కీలక పాత్ర పోషించరన్నారు. ఈ కార్యక్రమంలో యజ్జల రామారావు, కిల్లాడి రామయ్య, మోర్ల రాజేష్, యందం శ్రీనివాస్, పండు, కిషోర్, చిన్న బాబు, వెంకన్న, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ రెడ్డి పబ్లిక్ స్కూల్లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక సర్‌సిఆర్ రెడ్డి పాఠశాలలో ఈనెల 3వ తేదీన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు సోషల్ సైన్స్ డిపార్ట్మెంట్ ద్వారా నిర్వహించడం జరిగిందని, ఫలితాలు శనివారం వెల్లడించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ పి.సాయికుమారి శంకర్ తెలియజేశారు.ఈ ఎన్నికల్లో భాగంగా విద్యార్థులు పలు విభాగాల్లో పోటీ పడగా మిగిలిన విద్యార్థులు వారిని ఎన్నుకోవడానికి వారి ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఈ ఎన్నికలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అలవడడమే కాక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంత అవసరమో అదేవిధంగా ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో అవగాహన కలిగించే కార్యక్రమమని తెలియజేశారు.ఈ ఎన్నికలు పూర్తిగా కాగిత రహిత విధానంలో పర్యావరణ పర్యావరణ హితముగా నిర్వహించడం జరిగినది. ఈ ఎన్నికల్లో సీనియర్ విభాగంలో హెడ్ బాయ్ ఎస్. ఆశ్రిత్ రామ్, హెడ్ గర్ల్ ఎం. బృందా గెలుపొందగా జూనియర్ విభాగంలో హెడ్ బాయ్ సిహెచ్ .భార్గవ్ ,హెడ్ గర్ల్ జి .హాసిత గెలుపొందారు వీరిని పాఠశాల కరస్పాండెంట్ వంకినేని రఘు కుమార్ అభినందించారు. విజయం సాధించిన విద్యార్థులకు ఇన్వెస్టీచర్ సెర్మనీ ద్వారా ప్రమాణ స్వీకారం చేయించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# బిస్‌సీబీఎస్‌ఈ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు





నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడు బిస్ సి బి ఎస్ సి పాఠశాలలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గ్రాండ్ పేరెంట్స్ కు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి పాఠశాల డైరెక్టర్ మెలోడీ బండి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బిస్ పాఠశాల కరస్పాండెంట్ బండి శ్యామ్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరిలోనూ ప్రేమ అనురాగం ఆప్యాయత తో కలిసి జీవించడం లోపించిందన్నారు. బిస్ పాఠశాలలో ఉమ్మడి కుటుంబ విలువలను తెలియజేసేందుకు అలనాటి తీపి గుర్తులను మరల గుర్తుకు తెచ్చుకునేందుకు పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. నేటి ఆధునిక సమాజంలో ఉమ్మడి కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా టీచర్స్ లావణ్య మల్లిక సెలినాల ఆధ్వర్యంలో ఎల్కేజీ యాక్టివిటీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు కుమారి, శివకుమారి, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలి - ఎమ్మెల్యే నాయకర్



మొగల్తూరు,మేజర్ న్యూస్: ప్రభుత్వ అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని, తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఎమ్మెల్యేబొమ్మిడి నాయకర్ అన్నారు. శుక్రవారం మొగల్తూరు మండలం కేపీపాలెం నార్త్,గ్రామ పంచాయితీకి సంబంధించి, వివిధ శాఖల అధికారులతో, ఎమ్మెల్యే కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో త్రాగునీరు, రెవెన్యూ, విద్యుత్, సానిటేషన్ మొదలగు ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ,పంచాయతీలలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, దానిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు విషయంలో జాగ్రత్త వహించాలని, పైపులైన్ లికేజిలను అరికట్టాలని, మంచినీటి చెరువులో ఎప్పటికప్పుడు నీటి మట్టాన్ని సరిచూసుకుని, పూర్తి శుద్ధి జలాలను ప్రజలకు అందించాలని ఆర్. డబ్ల్యూ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు ఎక్కువగా జరగకుండా విద్యుత్ అధికారులు ముందుగానే తగు ఏర్పాట్లు చేసుకోవాలని, వేలాడే విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అధికారులు పనిలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని,వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని సున్నితంగా హెచ్చరించారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నిమ్న జాతుల అభివృద్ధికి, సంక్షేమం కొరకు పాటుపడి, 50 వసంతాల పైబడి దేశ రాజకీయాల్లో కొనసాగిన జాతీయ అగ్ర నేత, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిరస్మరణీయులని జాతీయ సీనియర్ దళిత నేత, రాష్ట్ర చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ పొలిమేర హరికృష్ణ అన్నారు. స్థానిక 46 డివిజన్ కబడ్డీ గూడెంలో బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికృష్ణ బాబూజీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నాటి ఏలూరు మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లు మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం, దివంగత నేత ,మాజీ శాసనసభ్యులు,బడేటి బుజ్జి సహకారంతో ఈ కాలనీకి బాబు జగ్జీవన్ రామ్ కాలనీగా నామకరణము చేసి,మునిసిపల్ కౌన్సిల్లో తీర్మానం చేయించినట్లు చెప్పారు. జిల్లా ఎస్సీ నాయకులు కాకాని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళిత వర్గాలకు రెండు కళ్ళని అన్నారు .జిల్లా చర్మకారుల సంక్షేమ సంఘం కార్యదర్శి ఉండి నాగేశ్వరరావు



మాట్లాడుతూ హరికృష్ణ తన సొంత ఖర్చులతో భావితరాల కోసం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నిర్మించి తన స్వీయ హస్తాలతో ఆగస్టు 15న 2003లో ఈ విగ్రహాన్ని ప్రారంభించారని, ఈ సందర్భంగా అభినందించారుయువ నాయకులు సుధాకర్, ప్రసాద్, జొన్న కూటి రవి,పోలిమేర సురేష్, వెంకన్న, ముల్లుల రమేష్, కటారి విజయ్, కిషోర్, మహిళలు, బిజెఆర్ యూత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సమాజానికి దిశా నిర్దేశకులు ఉపాధ్యాయులే



**అగిరిపల్లి,మేజర్ న్యూస్:** సమాజములో అసమానతలను తొలగించి, విద్యార్థులను అత్యున్నత వ్యక్తులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులేనని ప్రముఖ సైక్రియాటిస్ట్,మోటివేషనల్ స్పీకర్ డా.ప్రత్యూష సుబ్బారావు అన్నారు.శనివారం మండలంలోని తోటపల్లి గ్రామంలో గల హీల్ స్కూల్ ఉపాధ్యాయులకు నిర్వహించిన, శక్తి సామర్థ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్త గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనా విధానంలో,ప్రవర్తనలో, అలవాట్లలో, మార్పు తీసుకురాగల శక్తి కేవలం ఉపాధ్యాయులకే ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థి స్థాయి లోనే ప్రమాదకరమైన పోకడలు ప్రవేశించడం ద్వారా, విపరీత ధోరణులను ఎదుర్కోవలసిన, విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, అందువలన ఉపాధ్యాయులు విద్యార్థుల మానసిక స్థితిలో చైతన్యం, అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో "మానవత" సంస్థ పశ్చిమ గోదావరి జిల్లా ఎడ్యుకేషనల్ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, హీల్ ప్రిన్సిపాల్ బి. సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై స్పందించిన టిడిపి నేత గొర్రెల శ్రీధర్

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం** 19వ వార్డు భాగ్యలక్ష్మి పేటలో పట్నాల శంకర్రావు వీధిలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా తయారయ్యి బంకమట్టి రోడ్డుమీద పేరుకు పోయి స్కూల్ పిల్లలు సైకిల్ పై వెళుతున్నప్పుడు వస్తున్నప్పుడు పడిపోతున్నారు. వాహనదారులకు అటు నుంచి వెళుతున్న పెద్దలు, వృద్ధులు జారిపడి ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్థానిక ప్రజలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ దృష్టికి స్థానికులు తీసుకుని వచ్చారు. వెంటనే స్పందించిన శ్రీధర్ డ్రైవర్ అందుబాటులో లేక పోవడంతో తానే స్వయంగా బ్లేడు ట్రాక్టర్ తో రహదారిని శుభ్రం చేశారు. స్థానికంగా ఉన్నటువంటి వారితో ఆయన మాట్లాడుతూ త్వరలోనే రోడ్డు ను ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. మిఠాయి సూర్యరావు వీధిలో డ్రైనేజీలకు సంబంధించి గడ్డి, పాదులు అల్లుకుపోయి వాడకం నీళ్లువెళ్లే పరిస్థితి లేక ఇబ్బంది పడటంతో వెంటనే ఆ డ్రైనేజీలు దగ్గరుండి శానిటరీ వర్కర్స్‌తో బాగు చేయించారు. దీనితో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యులు పేరిశెట్టి సర్వేశ్వర రావు,19వ వార్డు, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ సోనీ, శానిటరీ మేస్త్రి జగ్గు రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కలకు ఉచితంగా రాబిస్ వ్యాక్సినేషన్




కైకలూరు,మేజర్ న్యూస్: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా కైకలూరు,కలిదిండి మండలములలోని పశువైద్యశాలలలో 341 పెంపుడు కుక్కలకు ఉచిత రేబీస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాంతీయ పశు వైద్యశాల కైకలూరు నందు 106,వెటర్నరీ డిస్పెన్సరీ సీతనపల్లి నందు 52,గుమ్మళ్ళపాడు నందు 42 కోరుకొల్లు నందు 35, సానరుద్రవరం నందు 40, భాస్కరరావుపేట నందు 10,కలిదిండి నందు 56 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబీస్ వ్యాక్సినేషన్ చేయడం జరిగిందని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. పి. ముస్తఫా ఖాన్ తెలిపారు. 3 రోజులవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు.

తమ కుక్కలకు రేబీస్ వ్యాక్సినేషన్ చేయించని పెంపుడు కుక్కల యజమానులు చేయించుకోవలసినదిగా కోరారు. అనంతరం వై.వి.యస్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు,పెంపుడు కుక్కల యజమానులకు జూనోసిస్ వ్యాధులపై అవగాహన కార్యాక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి వై.వి.యస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జూవాలజీ లెక్చరర్ డా. విజయకుమార్, డా.వి.సంధ్య ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.సంచార పశు వైద్యశాల డాక్టరు డా.గణేశ్, ప్రాంతీయ పశు వైద్యశాల కైకలూరు సిబ్బంది లీలా ఉషా రాణి, మహమ్మద్ బాజీ, షేక్ ఘని, శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.2 లక్షలు విరాళం





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** శ్రీ ఒకుళ మాత నిత్యాన్నదాన ట్రస్ట్ కు వేరు వేరు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శనివారం రూ.2,లక్షల1 వెయ్యి116లను విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన తిరుమళ్ళ వెంకట ఫణీంద్ర రూ 1లక్ష,ఏలూరు పోణంగికి చెందిన పంది ప్రసాద్ రావు రూ.1,01,116లు నిత్యాన్నదాన పథకానికి విరాళంగా అందజేశారు. దాతలకు ఆలయ సూపరింటిండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, డి వి ఎన్ రాజు విరాళం బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి.అనంతరం దాతల కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్పించారు.

# పశు సంక్రమిత వ్యాధులు సోకకుండా చూసుకోవాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** పశు సంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అవి సోకకుండా అప్రమత్తతతో మెలగాలని,భీమడోలు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఇకుర్తి సాయి రమేష్ కోరారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవం (ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల నివారణ దినం) పురస్కరించుకొని ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలో గల ఐదు మండలాలకు చెందిన అన్ని పశువైద్యశాలల్లో శనివారం ఉచిత రాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో సంబంధిత పశువైద్యులు,సిబ్బంది నిర్వహించారు.భీమడోలు ప్రాంతీయ పశు వైద్యశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలో 2,244 పెంపుడు కుక్కలు ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనిలో భాగంగా భీమడోలు మండలంలో 837 పెంపుడు కుక్కలు వివరాలు నమోదయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం, గుండుగొలను,పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బాధ్యులు, మాట్లాడుతూ పశువులు,కుక్కల కాటు బారిన పడిన ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాబిస్ వ్యాక్సినేషన్ సేవలను అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో పూళ్ళ పశు వైద్యులు డాక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు.

# అరుంధతి పేట రహదారి నిర్మాణం చేయాలి

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్




**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)16వ డివిజన్ శాఖ కార్యదర్శి కొల్లూరి సుధారాణి ఆధ్వర్యంలో అరుంధతి పేట రహదారి నిర్మాణం చేయాలని కోరుతూ, రోడ్డుపై నీరు నిండిన గుంతలలో చేప పిల్లలను వదులుతూ వినూత్నంగా తమ నిరసన తెలియజేసి ధర్నా నిర్వహించారు. అరుంధతి పేట రోడ్డు నిర్మాణం చేయాలని,ప్రమాదాల నుండి ప్రజలను రక్షించాలని,ఏడాదైనా రోడ్డు నిర్మాణం చేయకపోవడం సిగ్గు చేటని,సిపిఐ వర్ధిల్లాలని,నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ 2023 జూలై నెలలో అరుంధతి పేట ఏసుక్రీస్తు విగ్రహం నుండి లోయదిబ్బ ఆంజనేయ స్వామి గుడి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం నిమిత్తం తారు రోడ్డును తవ్వి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారు. వర్షాకాలం కావడంతో ప్రజలు ఆ రహదారి గుండా వెళ్లడానికి అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ ఏడాది కాలం గడచినా కార్పొరేషన్ వారు తవ్విన రోడ్డు నిర్మాణం చేయలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మి ఇందిరా, తెర్లాపు శ్రీను, కొండేటి రాంబాబు, జిజ్జువరపు సురేంద్ర,ఎల్లపు తేజ,ఉప్పులూరి లక్ష్మి, భవాని,జ్యోతి మేరీ,రాణి,ఎంట్ర పాటి రాజా, పచ్చిగోళ్ళ మాధవరావు, శ్రీను,నాగేంద్రబాబు, కేశవరావు, గురున్నాథం,తదితరులు పాల్గొన్నారు.